"మధురమైన పిల్లలూ - మీరు తండ్రిని స్మృతి చేయండి, ఈ స్మృతియే విశ్వానికి యోగదానము వంటిది, దీని ద్వారానే విశ్వము పావనముగా అవుతుంది, నావ తీరానికి చేరుకుంటుంది"

ప్రశ్నః- ఏ పిల్లల యొక్క సంభాళన అంతిమ సమయంలో స్వయంగా బాప్‌దాదానే చేస్తారు?

జవాబు:- ఏ పిల్లలైతే ఎంతోకాలంగా ముళ్ళను పుష్పాలుగా తయారుచేసే సేవలో తత్పరులై ఉంటారో, తండ్రికి పూర్తి-పూర్తి సహాయకులుగా ఉంటారో, అటువంటి పిల్లలను అంతిమ సమయంలో స్వయంగా తండ్రే సంభాళిస్తారు. బాబా అంటారు - నేను నా సహాయకులైన పిల్లలకు అద్భుతమైన దృశ్యాలను చూపించి ఎంతో ఆహ్లాదపరుస్తాను, వారు అంతిమంలో ఎంతో సుఖాన్ని చూస్తారు, సాక్షాత్కారాలు చూస్తూ ఉంటారు. 2- ఎవరికైతే "ఒక్క తండ్రి తప్ప ఇంకెవ్వరూ లేరు" అన్న పాఠము పక్కాగా ఉంటుందో, అటువంటి పిల్లలకే తండ్రి సహాయము లభిస్తుంది.

పాట:- ప్రియతమా, వచ్చి కలుసుకో...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. తండ్రి స్మృతిలో ఉండాలి మరియు అందరికీ స్మృతిని ఇప్పించాలి, ఇదే దానము చేస్తూ ఉండాలి. తండ్రిపై బలిహారమై ఇక ట్రస్టీగా అయి సంభాళించాలి.
2. సాక్షిగా అయి ప్రతి పాత్రధారి పాత్రనూ చూడాలి. మనం పాత్రను అభినయించి సంతోషంగా తిరిగి వెళ్తున్నాము - ఈ స్మృతిలో సదా ఉండాలి.

వరదానము:- సదా తండ్రి సమానంగా అయ్యి తమ సంపన్న స్వరూపము ద్వారా సర్వులకు వరదానాన్ని ఇచ్చే వరదానీ మూర్త భవ

భారత్‌లో విశేషంగా దేవీలను వరదానీ రూపములో తలచుకుంటారు. కానీ ఎవరైతే తండ్రి సమానంగా మరియు సమీపంగా ఉంటారో, వారే అటువంటి వరదానీ మూర్తులుగా అవుతారు. ఒకవేళ ఒక్కోసారి తండ్రి సమానంగా ఉంటూ, ఒక్కోసారి తండ్రి సమానంగా లేకుండా స్వయము యొక్క పురుషార్థులుగా ఉన్నట్లయితే, వారు వరదానులుగా అవ్వలేరు ఎందుకంటే తండ్రి పురుషార్థము చెయ్యరు, వారు సదా సంపన్న స్వరూపములో ఉంటారు. కనుక ఎప్పుడైతే సమానంగా అనగా సంపన్న స్వరూపములో ఉంటారో, అప్పుడే వరదానీ మూర్తులని అంటారు.

స్లోగన్:- స్మృతి అనే తీవ్ర పరుగును తీసినట్లయితే తండ్రి మెడలోని హారంగా, విజయీ మణులుగా అవుతారు.

"మధురమైన పిల్లలూ - మాయ పీడ నుండి రక్షించుకునేందుకు తండ్రి శరణులోకి రండి, ఈశ్వరుని శరణులోకి రావడంతో 21 జన్మలకు మాయ బంధనాల నుండి విముక్తులవుతారు"

ప్రశ్న:- పిల్లలైన మీరు ఏ పురుషార్థము ద్వారా మందిర యోగ్యులుగా, పూజ్యనీయులుగా అవుతారు?

జవాబు:- మందిర యోగ్యులుగా, పూజ్యనీయులుగా అయ్యేందుకు భూతాల నుండి రక్షించుకునే పురుషార్థం చేయండి. ఎప్పుడూ ఏ భూతము ప్రవేశించకూడదు. ఎప్పుడైనా ఎవరిలోనైనా భూతాన్ని చూస్తే, ఎవరైనా క్రోధము చేస్తే లేక మోహానికి వశమైతే వారి నుండి పక్కకు వచ్చేసేయండి. పవిత్రముగా ఉంటాము అని స్వయంతో ప్రతిజ్ఞ చేసుకోండి. సత్యాతి-సత్యమైన రాఖీని కట్టుకోండి.

పాట:- నిన్ను పిలవాలని మనస్సు కోరుకుంటోంది...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. శ్రీమతమనుసారముగా పతిత మనుష్యులను పావన దేవతలుగా తయారుచేసే సేవను చేయాలి. తండ్రికి పూర్తి-పూర్తి సహాయకులుగా అవ్వాలి.
2. జ్ఞానసాగరుని జ్ఞానమంతటినీ మింగేయాలి. తండ్రి స్మృతితో వికర్మలను దగ్ధం చేసుకొని వికర్మాజీతులుగా అవ్వాలి.

వరదానము:- ఏ డ్యూటీని నిర్వహిస్తున్నా కానీ స్వయాన్ని సేవాధారిగా భావిస్తూ సేవ చేసే డబుల్ ఫలానికి అధికారీ భవ

ఏ కార్యాన్ని చేస్తున్నా సరే, ఆఫీసుకు వెళ్తున్నా లేక వ్యాపారము చేస్తున్నా సరే - సదా స్మృతి ఉండాలి - సేవ కొరకు ఈ డ్యూటీని నిర్వహిస్తున్నాను, సేవా నిమిత్తముగా దీనిని చేస్తున్నాను - అప్పుడు సేవ మీ వద్దకు స్వతహాగా వస్తుంది మరియు ఎంతగా సేవ చేస్తారో అంతగా సంతోషము పెరుగుతూ ఉంటుంది. భవిష్యత్తు కొరకైతే జమ అవుతుంది కానీ ప్రత్యక్ష ఫలంగా సంతోషము లభిస్తుంది. కావున డబుల్ ఫలానికి అధికారులుగా అవుతారు. స్మృతి మరియు సేవలో బుద్ధి బిజీగా ఉన్నట్లయితే ఎల్లప్పుడూ ఫలాన్ని తింటూ ఉంటారు.

స్లోగన్:- ఎవరైతే సదా సంతోషంగా ఉంటారో, వారు స్వయానికి మరియు సర్వులకు ప్రియంగా అనిపిస్తారు.

"మధురమైన పిల్లలూ - అమృతవేళ లేచి మెడిటేషన్‌లో కూర్చోండి, ఈ విధంగా ఆలోచించండి - నేను ఆత్మను, మా బాబా తోట యజమాని, వారే నావికుడు, నేను వారి సంతానాన్ని, యజమానులుగా అయి జ్ఞాన రత్నాలను స్మరించండి"

ప్రశ్న:- ఏ విషయం యొక్క మహత్వము ప్రపంచములో కూడా ఉంది, అలాగే తండ్రి వద్ద కూడా ఉంది?

జవాబు:- దానము యొక్క మహత్వము. పిల్లలైన మీరు దయార్ద్ర హృదయులుగా అయి అందరిపైనా దయ చూపించాలి. అందరికీ అవినాశీ జ్ఞానరత్నాలను దానమివ్వాలి. దానం చేసేవారికి చాలా మహిమ జరుగుతుంది. వార్తాపత్రికల్లో కూడా వారి పేరు వెలువడుతుంది. కావున మీరు కూడా అందరికీ దానం చేయాలి అనగా మెడిటేషన్ నేర్పించాలి.

పాట:- నాకు ఆధారాన్ని ఇచ్చేవారు...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. అమృతవేళ లేచి స్మృతిలో కూర్చుని జ్ఞానాన్ని రమిస్తూ ఉండాలి. జ్ఞాన ధనాన్ని కూడా స్మృతి చేయాలి, అలాగే జ్ఞాన దాతను కూడా స్మృతి చేయాలి.
2. ఈశ్వరీయ నషాలో ఉంటూ సేవ చేయాలి. అందరికీ మెడిటేషన్ చేసే సహజమైన విధిని అర్థం చేయించాలి. ఏక మతము కలిగి ఉండాలి.

వరదానము:- ఆత్మిక ప్రసన్నత యొక్క వైబ్రేషన్ల ద్వారా సర్వులకు శాంతిని మరియు శక్తిని అనుభూతి చేయించే సర్వ ప్రాప్తి స్వరూప భవ

ఏ పిల్లలైతే పరమాత్మ ప్రాప్తులతో సంపన్నంగా, సర్వ ప్రాప్తి స్వరూపులుగా ఉంటారో, వారి ముఖము ద్వారా ఆత్మిక ప్రసన్నత యొక్క వైబ్రేషన్లు ఇతర ఆత్మల వరకు చేరుకుంటాయి మరియు వారు కూడా శాంతిని మరియు శక్తిని అనుభూతి చేస్తారు. ఏ విధంగా ఫలదాయకమైన వృక్షము తన శీతలతతో కూడిన నీడ ద్వారా మనుష్యులకు శీతలతను అనుభవము చేయిస్తుందో మరియు దాని ద్వారా మానుష్యులు ప్రసన్నులవుతారో, అదే విధంగా మీ ప్రసన్నత యొక్క వైబ్రేషన్లు తమ ప్రాప్తుల నీడ ద్వారా తనువు-మనసుకు శాంతిని మరియు శక్తిని అనుభూతి చేయిస్తాయి.

స్లోగన్:- ఎవరైతే స్మృతి స్వరూపులుగా ఉంటారో, వారికి ఎటువంటి పరిస్థితి అయినా ఆటలా అనుభవమవుతుంది.

"మధురమైన పిల్లలూ - స్మృతి యాత్రకు సమయాన్ని ఇస్తూ ఉన్నట్లయితే వికర్మలు వినాశనమవుతూ ఉంటాయి, అందరి నుండీ మమకారము తొలగిపోతుంది, తండ్రి కంఠహారముగా అవుతారు"

ప్రశ్నః- గాడ్ ఫాదర్ ద్వారా పిల్లలైన మీరు ఏ రెండు మాటల చదువును చదువుకుంటారు? ఆ రెండు మాటలలో ఏ రహస్యము ఇమిడియుంది?

జవాబుః- గాడ్ ఫాదర్ మీకు ఇంత మాత్రమే చదివిస్తారు - హే ఆత్మలూ, 'శరీర భానాన్ని విడిచిపెట్టండి' మరియు 'నన్ను స్మృతి చేయండి' - ఈ రెండు మాటల చదువును ఎందుకు చదివించడం జరుగుతుందంటే, ఇప్పుడు మీరు ఈ పాత ప్రపంచములో పాత శరీరాన్ని తీసుకొనేది లేదు. మీరు కొత్త ప్రపంచములోకి వెళ్ళాలి. నేను మిమ్మల్ని నాతో పాటు తీసుకువెళ్ళేందుకు వచ్చాను, అందుకే దేహ సహితముగా అన్నింటినీ మర్చిపోతూ వెళ్ళండి.

పాటఃనీవే తల్లివి, తండ్రివి నీవే...

ధారణ కొరకు ముఖ్య సారముఃనీవే

1. సుపుత్రులుగా, ఆజ్ఞాకారులుగా అయి విజయమాలలో కూర్చబడాలి. తండ్రికి మీ వద్ద ఉన్న పనికిరానివాటిని ఇచ్చి, బలిహారమై, అందరి నుండి మమకారాన్ని తొలగించివేయాలి.
2. అంత్యకాలములో ఒక్క తండ్రే గుర్తు ఉండాలి, దీని కొరకు మిగిలిన అందరి నుండి బుద్ధియోగాన్ని తెంచి నిరంతరము తండ్రి స్మృతిలో ఉండేందుకు పురుషార్థము చేయాలి.

వరదానముఃసర్వ ఖజానాలను స్వయములో ఇముడ్చుకొని, నిరాశ మరియు ఈర్ష్య నుండి ముక్తులుగా ఉండే సదా ప్రసన్నచిత్త భవ

బాప్‌దాదా పిల్లలందరికీ సమాన రూపంలో అన్ని ఖజానాలను ఇచ్చారు, కానీ కొందరు ఆ ప్రాప్తులను స్వయములో ఇముడ్చుకోలేకపోతారు మరియు వాటిని సమయానికి కార్యములో వినియోగించడం రాదు, అందుకే సఫలత కనిపించదు, అప్పుడు స్వయముతో నిరాశ చెందుతారు, బహుశా నా భాగ్యము ఇలాగే ఉందేమో అని ఆలోచిస్తారు. వారికి ఇతరుల విశేషతలు మరియు భాగ్యాన్ని చూసి ఈర్ష్య కలుగుతుంది. ఇలా నిరాశ పడేవారు మరియు ఈర్ష్య పడేవారు ఎప్పుడూ ప్రసన్నంగా ఉండలేరు. సదా ప్రసన్నులుగా ఉండాలంటే ఈ రెండు విషయాల నుండి ముక్తులుగా ఉండండి.

స్లోగన్ఃస్వార్థము లేకుండా సత్యమైన హృదయముతో సేవ చేసేవారే స్వచ్ఛమైన ఆత్మలు.

"మధురమైన పిల్లలూ - తండ్రి మీ కొరకు స్వర్గమనే కొత్త ప్రపంచాన్ని స్థాపన చేయడానికి వచ్చారు, అందుకే ఈ నరకముపై మనసు పెట్టుకోకండి, దీనిని మరచిపోతూ వెళ్ళండి"

ప్రశ్న:- దయార్ద్ర హృదయుడైన తండ్రి పిల్లలైన మీపై ఏ రూపములో ఏ దయను చూపిస్తారు?

జవాబు:- బాబా అంటారు - నేను తండ్రి రూపములో మధురమైన సాక్కిరిన్‌గా అయి పిల్లలైన మీకు ఎంతటి ప్రేమనిస్తానంటే, దానిని మీకు ప్రపంచంలో ఇంకెవరూ ఇవ్వలేరు. నేను మిమ్మల్ని పవిత్ర ప్రేమతో కూడిన ప్రపంచానికి యజమానులుగా తయారుచేస్తాను. టీచర్‌గా అయి మీకు ఎటువంటి చదువును చదివిస్తానంటే, దాని ద్వారా మీరు స్వర్గములోని మహారాణిగా అవుతారు. ఇది మనుష్యుల నుండి దేవతలుగా తయారయ్యే చదువు. ఈ జ్ఞాన రత్నాలు మిమ్మల్ని విశ్వాధిపతులుగా చేస్తాయి.

పాట:- తల్లి ఎవరు, తండ్రి ఎవరు...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. బుద్ధి ద్వారా అనంతమైన సన్యాసము చేయాలి. పాత దేహ సహితముగా ఏదైతే ఈ కనులకు కనిపిస్తుందో దాని నుండి మమకారాన్ని తొలగించి తండ్రిని మరియు స్వర్గమును స్మృతి చేయాలి.
2. చదువును బాగా ధారణ చేసి బుద్ధిని సతోప్రధానముగా తయారుచేసుకోవాలి. మురళియే చదువు. మురళి పట్ల చాలా-చాలా శ్రద్ధ పెట్టాలి.

వరదానము:- భాగ్యము యొక్క కొత్త-కొత్త స్మృతుల ద్వారా పురుషార్థంలో రమణీకతను అనుభవము చేసే మానసిక ఆరోగ్యవాన్ భవ

బ్రాహ్మణ జీవితములో చివరి జన్మ అయిన కారణంగా శరీరం పరంగా ఎంత బలహీనంగా లేక అనారోగ్యంగా ఉన్నా కానీ, మనసు అయితే అందరిదీ ఆరోగ్యంగా ఉంది. ఉల్లాస-ఉత్సాహాలతో ఎగిరేవారిగా ఉన్నారు. శక్తిశాలి మనసుకు గుర్తు ఏమిటంటే - క్షణములో ఎక్కడికి కావాలనుకుంటే అక్కడికి చేరుకోగలగాలి. దీని కొరకు సదా మీ భాగ్యపు పాటలను పాడుతూ, ఎగురుతూ ఉండండి. అమృతవేళ నుండి భాగ్యము యొక్క కొత్త-కొత్త విషయాలను స్మృతిలోకి తీసుకురండి. ఒకసారి ఒక ప్రాప్తిని, మరొకసారి మరొక ప్రాప్తిని... ఎదురుగా ఉంచుకోండి, అప్పుడు పురుషార్థంలో రమణీకత వస్తుంది. బోర్ అనిపించదు, నవీనతను అనుభవం చేస్తారు.

స్లోగన్:- ముందు వెనుక ఆలోచించి అర్థం చేసుకుని ప్రతి కర్మను చేసినట్లయితే సఫలత ప్రాప్తిస్తూ ఉంటుంది.

"మధురమైన పిల్లలూ - మీరు ఇప్పుడు మూడు దారుల కూడలిలో నిలబడ్డారు, ఒక వైపు దుఃఖధామము ఉంది, ఇంకొక వైపు శాంతిధామము ఉంది మరియు మూడవ వైపు సుఖధామము ఉంది, ఇప్పుడు మేము ఎక్కడికి వెళ్ళాలి అన్నది నిర్ణయించుకోండి"

ప్రశ్న:- ఏ నిశ్చయము ఆధారంగా పిల్లలైన మీరు సదా హర్షితముగా ఉండగలుగుతారు?

జవాబు:- అన్నింటికన్నా ముందుగా, మేము ఎవరికి చెందినవారిగా అయ్యాము! అన్న నిశ్చయం ఉండాలి. తండ్రికి చెందినవారిగా అవ్వడంలో వేద-శాస్త్రాలు మొదలైన పుస్తకాలను చదివాల్సిన అవసరం లేదు. రెండవ నిశ్చయం ఏముండాలంటే - మా కులము అన్నింటికన్నా శ్రేష్ఠమైన దేవతా కులము - ఈ స్మృతితో మొత్తం చక్రమంతా గుర్తుకు వచ్చేస్తుంది. తండ్రి మరియు చక్రం యొక్క స్మృతిలో ఉండేవారు సదా హర్షితముగా ఉంటారు.

పాట:- ఎవరో నన్ను తనవారిగా చేసుకుని...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. సేవ పట్ల అభిరుచిని ఉంచాలి. అనారోగ్యములో కూడా తండ్రి స్మృతిలో ఉండాలి మరియు ఇతరులకు కూడా స్మృతిని ఇప్పించాలి. నోటి ద్వారా జ్ఞాన దానం చేస్తూ ఉండాలి.
2. పక్కా స్వంత పిల్లలుగా అవ్వాలి అనగా ఒక్క తండ్రి స్మృతిలోనే ఉండాలి. ఉదయముదయమే లేచి విచార సాగర మంథనము చేయాలి. ఇంకెవరూ గుర్తుకు రాకూడదు.

వరదానము:- తమ శుభ మరియు శక్తిశాలి భావనల ద్వారా విశ్వ పరివర్తనను చేసే విశ్వ కళ్యాణకారీ భవ

పిల్లలైన మీ మనసులలో సదా ఇదే శుభ భావన ఉంటుంది - సర్వుల కళ్యాణము జరగాలి, ప్రతి ఆత్మ అనేక జన్మల కొరకు సుఖీగా అవ్వాలి, ప్రాప్తులతో సంపన్నమవ్వాలి. మీ ఈ శుభమైన మరియు శక్తిశాలి భావన యొక్క ఫలము విశ్వాత్మలను పరివర్తన చేస్తూ ఉంది, మున్ముందు ప్రకృతి సహితంగా పరివర్తన జరుగుతుంది ఎందుకంటే సంగమయుగ శ్రేష్ఠ ఆత్మలైన మీకు డ్రామానుసారంగా ప్రత్యక్ష ఫలము ప్రాప్తించే వరదానము ఉంది, అందుకే ఏ ఆత్మలు మీ సంబంధ-సంపర్కములోకి వచ్చినా కానీ వారు అదే సమయములో శాంతి మరియు స్నేహము యొక్క ఫలాన్ని అనుభూతి చేస్తారు.

స్లోగన్:- త్రికాలదర్శి స్థితిలో స్థితులై నిర్ణయము తీసుకున్నట్లయితే ప్రతి కార్యములో సఫలత ప్రాప్తిస్తుంది.

06-08-23 ప్రాతఃముర‌ళి ఓంశాంతి "అవ్యక్త బాప్‌దాదా" రివైజ్-31-03-95 మధువనం

"పరమాత్మ మిలన మేళా యొక్క కానుకలు - కిరీటము, సింహాసనము మరియు తిలకము"

- ఈ రోజు అనంతమైన తండ్రి తమ పిల్లలందరినీ అనంతములో చూస్తున్నారు. వారు అనంతమైన తండ్రి మరియు మీరందరూ కూడా అనంతమైన యజమానులు మరియు బాలకులు. మేళాలైతే ఎన్నో జరుగుతాయి కానీ పరమాత్మ మిలన మేళా ఒక్క సంగమయుగములోనే జరుగుతుంది.
- భాగ్యవిధాత ద్వారా జన్మ లభించటము - ఇది అన్నింటికన్నా నంబరువన్ భాగ్యము. అలాగే శిక్షకుడు కూడా డైరెక్టుగా పరమ ఆత్మ! ఏ శిక్షణ ఇచ్చారు? మిమ్మల్ని ఎలా తయారుచేసారు? త్రినేత్రి, త్రికాలదర్శి, త్రిలోకీనాథ్. సద్గురువు ద్వారా మహామంత్రము కూడా లభించింది మరియు సర్వ వరదానాలు కూడా లభించాయి.
- రాజ్యానికి గుర్తు కిరీటము, సింహాసనము మరియు తిలకము. కొత్తవారైనా లేక పాతవారైనా కానీ, నేను స్వరాజ్య అధికారి ఆత్మను - సదా ఈ స్మృతి తిలకము పెట్టబడే ఉంది. నేను తిలకధారిని, నేను విశ్వ కళ్యాణ బాధ్యత యొక్క కిరీటధారిని మరియు సదా తండ్రి హృదయ సింహాసనాధికారిని.
- పిల్లలు ప్రతి ఒక్కరూ యోగీ పిల్లలుగా ఉండాలి, యోధులుగా కాదు అని బాప్‌దాదా ఇదే కోరుకుంటున్నారు. బాప్‌దాదాకు పిల్లలు చేసే యుద్ధం యొక్క శ్రమ మంచిగా అనిపించదు. పరమాత్మ పిల్లలైతే సదా ఆనందంలో ఉండేవారు, యుద్ధం యొక్క శ్రమ చేసేవారు కాదు. కావున ఈ సంవత్సరము అందరి చార్టు ఈ విధంగా ఉండాలి - సదా రాజ్యాధికారి, ఆధీనత సమాప్తము.

వరదానము:- ఏకాంతము మరియు ఏకాగ్రత యొక్క అటెన్షన్ ద్వారా తీవ్రగతితో సూక్ష్మ సేవ చేసే సత్యమైన సేవాధారీ భవ

దూరముగా కూర్చుని ఉన్నా అనంతమైన విశ్వములోని ఆత్మల సేవను చేసేందుకు మనసు మరియు బుద్ధి సదా ఫ్రీగా ఉండాలి. చిన్న-చిన్న సాధారణ విషయాలలో మనసు మరియు బుద్ధిని బిజీ చెయ్యకండి. తీవ్రగతితో కూడిన సూక్ష్మ సేవ కొరకు ఏకాంతము మరియు ఏకాగ్రతల పట్ల విశేషమైన అటెన్షన్ ఇవ్వండి. బిజీగా ఉన్నా గాని మధ్య-మధ్యలో ఒక ఘడియ, రెండు ఘడియల సమయాన్ని కేటాయించి ఏకాంతాన్ని అనుభవము చేయండి. బయటి పరిస్థితులు అలజడితో కూడినవిగా ఉన్నా గాని మనసు-బుద్ధిని ఏ సమయంలో కావాలనుకుంటే ఆ సమయంలో ఒక్కరి అంతములో క్షణములో ఏకాగ్రము చేయండి, అప్పుడు సత్యమైన సేవాధారులుగా అయ్యి అనంతమైన సేవకు నిమిత్తులుగా అవ్వగలరు.

స్లోగన్:- ఎవరైతే జ్ఞానము యొక్క ప్రతి రహస్యాన్ని అర్థం చేసుకుని రహస్యయుక్తముగా, యుక్తియుక్తముగా మరియు యోగయుక్తముగా ఉంటూ కర్మలు చేస్తారో, వారే జ్ఞానయుక్త ఆత్మలు.